సంపుటి :02 సంచిక :130 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శుక్రవారం 11,జులై 2025

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 26
గరిష్ఠం : 39

## పాండవుల గుట్టలో దారుణ హత్య!

-మృతుడు జూబ్లీ నగర్ గ్రామస్తుడు?

అక్షరదర్బార్, రేగొండ: గోరికొత్తపల్లి మండలం తిరుమల గిరి గ్రామ శివారులోని పాండవులగుట్టలో దారుణ హత్య జరిగింది. జూబ్లీ నగర్ కు చెందిన పరుష రవి (43) మృత దేహాన్ని గుర్తించారు. గురువారం రాత్రి రవి హత్య జరిగి నట్లు తెలిసింది. భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పరుష రవిని హత్య చేసినట్లు సమాచారం. హత్యకు పాత కక్షలే కారణమని తెలిసింది.

## సీఎం చేతులమీదుగా కొత్త రేషన్‌కార్డులు

- 2.4 లక్షల కార్డులు.. 11 లక్షల మంది కొత్త లబ్ధిదారులు
- ఈనెల 14 నుంచి పంపిణీ

04





## నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు శ్రీకారం

- తాత్కాలిక భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

04

## 'స్థానిక' పోరుపై కాంగ్రెస్ ఫోకస్

- బీసీలకు 42% రిజర్వేషన్ అమలుతో నూతన సమరానికి సిద్ధం
- పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి



3లో..

# 'గోషామహల్'కు ఉప ఎన్నిక?

- ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా
- ఆయన శాసన సభ సభ్యత్వం రద్దయ్యే అవకాశం?
- స్పీకర్ ఆ పని చేస్తే ఇక ఉప ఎన్నిక లాంఛనమే..
- ఇప్పటికే మొదలైన జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ స్టంట్
- గోషామహల్ ఆ జాబితాలో చేరితే రెండుచోట్లా ఎలక్షన్




2లో..

కొద్దిరోజుల క్రితం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక ఖరారైనట్లే. తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేయడంతో ఆ అస్థానం కూడా ఖాళీ అవుతుందనే చర్చ ప్రారంభమైంది. బీజేపీ బీఫారంపై రాజాసింగ్ గెలిచారు కాబట్టి.. ఆయన అసెంబ్లీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేసే అవకాశం ఉంది. స్పీకర్ ఒకవేళ రాజాసింగ్ అసెంబ్లీ సభ్యత్వాన్ని రద్దు చేస్తే అక్కడ కూడా ఉప ఎన్నిక ఖాయమయ్యే అవకాశాలు కల్పిస్తున్నాయి. అదే జరిగితే.. రాష్ట్రంలో ఒకేసారి జూబ్లీహిల్స్, గోషామహల్ అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికలు ఇక లాంఛనమే.. మరో మూడేళ్లలో తిరిగి అసెంబ్లీ ఎన్నికలు రానున్న తరుణంలో.. ఆ రెండు స్థానాలు ఇక అన్ని పార్టీలు సెమీ ఫైనల్స్ గా భావిస్తాయి. గెలుపు.. నీదా.. ? అని సవాల్ విసురుకుంటూ.. ఇక రంగంలోకి దూకడమే తరువాయి. — అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

## కొత్తకొండ వీరన్న సొమ్ము ఆలయ సిబ్బందికే..!

- ఇష్టారీతిన అర్చకుల నియామకాలు..!
- భక్తుల సొమ్మును వృధా చేస్తున్న దేవాదాయ శాఖ
- అసహనం వ్యక్తం చేస్తున్న వీరన్న భక్తులు

4లో..



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అర్చక నియామకాలు ఇష్టారీతిన చేపడుతున్నారు. ఆలయంలో స్థాయికి మించి అర్చకులు ఉన్నప్పటికీ తాత్కాలిక అర్చకులను నియమిస్తూ ఆలయ ఆదాయాన్ని వృధా చేస్తున్నారు. ఆలయంలో పదవి విరమణ పొందిన అర్చకులతో పాటు, డిప్యూటేషన్ పై అర్చకులు విధులు నిర్వర్తించడం గమనార్హం. ఒక్కో అర్చకునికి లక్షల్లో జీతాలు ఇస్తూ, ఆలయానికి భారం పెంచుతున్నారు. భక్తులు దేవునికి సమర్పించే కానుకలను కేవలం జీతాలకు మాత్రమే సరిపెడుతున్నారు. అర్చకునికి లక్షల్లో జీతాలు ఇస్తూ, ఆలయానికి భారం పెంచుతున్నారు. భక్తులు దేవునికి సమర్పించే కానుకలను కేవలం జీతాలకు మాత్రమే సరిపెడుతున్నారు. అసలు ఆలయంలో శాశ్వత అర్చకులు, తాత్కాలిక అర్చకులు ఎంతమంది ఉన్నారో అనేదానిపై సందిగ్ధం నెలకొని ఉంది. వీరభద్ర స్వామికి నిత్య పూజల సేవలు అందించేందుకు ఇంత మంది అర్చకులు అవసరమా..? అని భక్తులు చర్చించుకుంటున్నారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారి కల్యాణ తంతు నిర్వహించేందుకు ఇతర దేవాలయాల నుంచి అర్చకులు రావాల్సిందే. వీరన్న ఆలయం ఏ 6 కేటగిరిలో ఉంది. ఈ ఆలయానికి సూపరిండెంట్ స్థాయి కార్యనిర్వహణ అధికారి (ఈఓ )ని కేటాయించాల్సి ఉన్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. — అక్షర దర్బార్, భీమదేవరపల్లి

# ఇసుక క్వారీలో ఆకస్మిక తనిఖీలు



అక్షరదర్బార్, వెంకటాపురం(నూగూరు) మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో గిరిజన సొసైటీ నిర్వహిస్తున్న ఇసుక క్వారీని తహసిల్దార్ వేణుగోపాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు చేసినట్టు ఈ సందర్భంగా తహసిల్దార్ వెల్లడించారు. అనంతరం ఇసుక క్వారీలోని లారీ లోడింగ్, లారీ పార్కింగ్ స్థలం గురించి సొసైటీ సభ్యులను, టీజీఎండిసి ఉద్యోగులను, లారీ డ్రైవర్స్ తో  స్థానికంగా విచారణ చేపట్టి పలు సూచనలు అందజేశారు. లారీ డ్రైవర్స్ రోడ్డుపై వాహనాలు నిలపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, గ్రామాల్లో అతివేగంగా లారీలు నడపటం చేయకూడదని, నిబంధనలు అతిక్రమించినచో క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని తాసిల్దార్ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావు, గిర్దవర్ పి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



అక్షరదర్బార్, కాటారం: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం కాటారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ఫైళ్ళను పరిశీలించారు. మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకుని ఎంత మందికి నోటీసులు జారీ చేశారని ప్రశ్నించారు. మొత్తం మండలంలో 5,610 భూభారతి దరఖాస్తులు వచ్చాయని, అందులో 412 మంది దరఖాస్తు దారులకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలుపగా, భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆగస్ట్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, డీటీ రామ్మోహన్, ఆర్ఐ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



అక్షర దర్బార్ Voice of the people

## 'గోషామహల్'కు

# ఉప ఎన్నిక?



- ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా
- ఆయన శాసన సభ సభ్యత్వం రద్దయ్యే అవకాశం?
- స్పీకర్ ఆ పని చేస్తే ఇక ఉప ఎన్నిక లాంఛనమే..
- ఇప్పటికే మొదలైన జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ స్టంట్
- గోషామహల్ ఆ జాబితాలో చేరితే రెండుచోట్లా ఎలక్షన్

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్‌రావును పార్టీ పెద్దలు ఏకపక్షంగా ఎన్నుకున్నారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి లేఖ సైతం సమర్పించారు. శుక్రవారం ఆయన రాజీనామాను బీజేపీ అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. రాజాసింగ్ రాజీనామాతో తెలంగాణలో ఒక్కసారిగా రాజకీయం కొత్త మలుపు తీసుకోనున్నది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఇప్పటికే ఆ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనున్నది. తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాతో ఆ స్థానం కూడా ఖాళీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే.. బీజేపీ బీఫారం మీద గెలిచిన రాజాసింగ్ శాసనసభ్య సభ్యత్వాన్ని అసెంబ్లీ స్పీకర్ రద్దు చేస్తేనే.. అక్కడ కూడా ఉప ఎన్నిక జరగుతుంది. లేదంటే.. ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతారు. బీజేపీ నేతలు ఈ నేపథ్యంలో రాజాసింగ్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని స్పీకర్‌పై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. అలా ఆ పని కాకపోతే.. వారు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఉంది. ఒకవేళ స్పీకర్ వెంటనే.. రాజాసింగ్‌పై వేటు వేస్తే.. గోషామహల్ అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నిక ఖాయం. అంటే.. జూబ్లీహిల్స్, గోషామహల్ అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల సంఘం దాదాపు ఒకేసారి ఉప ఎన్నిక నిర్వహించే అవకాశం ఉంది.

### - 'జూబ్లీహిల్స్'పై ప్రధాన పార్టీల వ్యూహాలు

సిట్టింగ్ సీటును ఎలాగైనా కాపాడుకోవాలని గులాబీ అధిష్టానం ముందే టార్గెట్ ఫిక్స్ చేసుకున్నది. నియోజకవర్గంలో ఉన్న లక్షా 25 వేలమంది ముస్లిం ఓటర్లు గెలుపు ఓటమిలో కీలక పాత్ర పోషిస్తారని గ్రహించి, స్థానిక మైనారిటీ నాయకులతో ఇప్పటికే ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసింది. పాతబస్తీతో సంబంధాలు ఉన్న నేతలను నియోజకవర్గంలోకి తీసుకువెళ్ళే ప్రయత్నాలు కూడా మొదలయ్యాయి. అధికార పార్టీ కాంగ్రెస్ కూడా జూబ్లీహిల్స్‌ను సీటును దక్కించుకునేందుకు ప్రయత్నాలు షురూ చేసింది. ఇప్పటికే ఎంఐఎం పార్టీతో ఆ పార్టీకి సత్సంబంధాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతుంది. ఒకవేళ కాంగ్రెస్‌ని కాదని, ఎంఐఎం తన అభ్యర్థిని బరిలోకి దిగితే ఓట్లు చీలే అవకాశం ఉంది. తద్వారా కాంగ్రెస్‌కు నష్టం జరగవచ్చు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మూడోవంతు ఓట్లు ముస్లిం మైనారిటీలే. ఎంఐఎం పోటీ చేయడం వల్ల మైనారిటీ ఓట్లు చీలిపోతే లబ్ధి కాంగ్రెస్‌కి చేర్చుతుందా, లేక బీఆర్ఎస్‌కే కలసి వస్తుందా అన్నది చూడాలి. ఇక భాజపా కూడా ఈ ఉపఎన్నికను వదిలేయదని తెలుస్తున్నది. ఏదేమైనా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను పార్టీలన్నీ సవాల్‌గా  తీసుకుంటున్నాయి. నోటిఫికేషన్ రాకముందే ఈ నియోజకవర్గంలో ఎలా పాగా వేయాలన్న ప్లానింగ్‌లో ఆయా పార్టీల మునిగి తేలుతున్నారు. 2009లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత, ఆ సంవత్సరం కాంగ్రెస్ అభ్యర్థి విష్ణువర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో టీడీపీ అభ్యర్థి మాగంటి గోపినాథ్ ఎన్నికల్లో గెలిచారు. తర్వాత ఆయన బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విష్ణువర్ధన్‌రెడ్డి కంటే.. ఎంఐఎం నుంచి పోటీ చేసిన నవీన్‌యాదవ్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయి. బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ 9 వేల పైచిలుకు ఓట్లతో తేడాతో రెండో స్థానంలో నిలిచారు. 2018లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేయకుండా అప్పటి మిత్రపక్షమైన అధికార బీఆర్ఎస్.. మాగంటి గోపినాథ్‌కు మద్దతు ప్రకటించింది. నవీన్ యాదవ్ మజ్లిస్‌కు రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థి పోటీ చేసి సుమారు 18 వేల పైచిలుకు ఓట్లు సాధించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చిన మజ్లిస్ మద్దతు ఇచ్చింది.

### - 'గోషామహల్'లో ఎవరిది పైచేయి?

గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్. ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాతో ఈ సీటు ఖాళీ అవుతున్న క్రమంలో అన్ని ప్రధాన పార్టీలకు ఉపఎన్నిక అసలైన సవాల్‌గా మారింది. ఇక్కడ ఎవరిది పైచేయి? ఏ సామాజిక వర్గం ఎటు మొగ్గుతుందో అన్నది పార్టీలకు పతాక వ్యూహాంశం. ఈ నియోజకవర్గంలో సుమారు 2.8 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో సుమారు 55% వరకు హిందూ ఓటర్లు. వీరిలోనూ సగానికి పైగా వాణిజ్య వర్గాలకు చెందిన మార్వాడీలు, జైన్‌లు, గుజరాతీలు. మరోవైపు ఈ స్థానంలో సుమారు 40% వరకు ముస్లిం మైనారిటీ ఓటర్లు ఉంటారు. మిగిలిన 10శాతంలో బీసీలు, ఎస్సీలు కొంత భాగం ఉంటారు. అయితే.. ముప్పు ఏళ్లుగా గోషామహల్ అంటే.. హిందూత్వానికి మారుపేరుగా నిలుస్తున్నది. 2014 నుంచి ఇక్కడ రాజాసింగ్ అదే హిందుత్వ నినాదంతో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. మరోవైపు ముస్లిం ఓట్లు ప్రధానంగా ఎంఐఎం మీదే మొగ్గే అవకాశం ఉంది. గతంలో ఎంఐఎం తరపున గట్టి అభ్యర్థిని నిలబెట్టి గట్టి పోటీ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. కానీ, మిగిలిన హిందూ ఓట్లు బీజేపీకి పార్టీకి చేరడం వల్ల ఎంఐఎం గెలుపు సాధించలేకపోయింది. ఈస్థానంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ బలహీనమనే చెప్పాలి.

## నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసమే:

### గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**బీజేపీతో తాను 11 ఏళ్లుగా పనిచేస్తున్నానని, పార్టీ తనను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ అసెంబ్లీ స్థానం ఇచ్చిందని రాజాసింగ్ గుర్తుచేసుకున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆయన రాజీనామాను అంగీకరించిన సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని తెచ్చేందుకు తాను రాత్రీపగలు పనిచేశానని, ఏకపక్షంగా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక చేపట్టడం సరికాదని.. లక్షలాది మంది పార్టీ కార్యకర్తల తరఫున బాధను తాను వ్యక్తం చేశానని తెలిపారు. ఏ పదవి, అధికారం, వ్యక్తిగత లబ్ధి కోసమో తాను రాజీనామా చేయలేదని, చివరి శ్వాస వరకు తాను హిందుత్వం కోసమే పనిచేస్తానని వెల్లడించారు.**

# గవర్నర్ తో రెడ్ క్రాస్ ప్రతినిధుల సమావేశం

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు జిష్ణుదేవ్ వర్మను రాష్ట్రంలోని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకమండలి సభ్యులు శుక్రవారం హైదరాబాద్ లోని రాజభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ టీబీ ముక్త భారత్ అభియాన్ లో భాగంగా తెలంగాణ టీబీ రహిత రాష్ట్రంగా మారేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి జిల్లాలో రక్తనిధి కేంద్రాలు, రక్తం నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైనప్పుడు రక్తం అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ లో సభ్యత్వం పొందేలా ప్రోత్సహించి, సీపీఆర్ వంటి అత్యవసర శిక్షణలు అందించాలని సూచించారు. రెడ్ క్రాస్ మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహించి జీవితకాల సభ్యులను చేర్చుకుని, పక్క రాష్ట్రాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లాలని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు సంభవించినప్పుడు డిజాస్టర్ సెల్ ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా సహాయ కార్యకలాపాలు నిర్వర్తించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సమాజానికి విశేష సేవలు అందించిందని, ఇకముందు కూడా ఇదే పద్ధతిలో మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా తన వంతుగా అన్ని విధాలుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సమావేశం ముగింపులో గవర్నర్ ని రెడ్ క్రాస్ ప్రతినిధులు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా చైర్మన్ డా పి విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, మేడ్చల్ మల్కాజిగిరి చైర్మన్ రాజేశ్వరరావు, రంగారెడ్డి చైర్మన్ నరసింహరెడ్డి, సంగారెడ్డి చైర్మన్ వనజరెడ్డి, నిజామాబాద్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు తోట రాజశేఖర్, నాగర్‌కర్నూలు రాష్ట్ర పాలకమండలి సభ్యులు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.





# వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోండి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి
- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

అక్షరదర్బార్, మరిపెడ: జిల్లాలో శుక్రవారం పర్యటించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు 9వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను అప్రమత్తం చేయడం, అవసరమైతే ఆరోగ్య శిబిరాలు, ఇంటింటి సర్వేలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం సానిటేషన్ పనులు చేయాలన్నారు. వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య పరీక్షలు, తగినంత మందుల నిల్వలు సిద్ధంగా ఉంచాలన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని పేర్కొంటూ, ఇప్పటికే పూర్తైన ఇండ్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, బిల్లులు త్వరగా చెల్లించేలా చూడాలని సూచించారు. 9వ వార్డులో లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ వేగం పెంచాలన్నారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కృష్ణవేణి, హౌసింగ్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 'స్థానిక' పోరుపై కాంగ్రెస్ ఫోకస్

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలుతో నూతన సమరానికి సిద్ధం

అక్షర దర్బార్, నర్సంపేట : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగిపోతోంది. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ తన దృష్టిని పూర్తిగా స్థానిక ఎన్నికలపై కేంద్రీకరించింది. బహుజన వర్గాలకు కీలక సంకేతంగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో పాటు, పార్టీ శ్రేణులను గ్రామస్థాయిలో సమీకరించి సమరానికి సిద్ధం చేసే పనిలో పడింది.

### స్థానిక ఎన్నికల అజెండా

రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలు, 614 మండల పరిషత్తులు, 33 జిల్లా పరిషత్తులు ఉన్నప్పటికీ, ఏడాదిన్నర కాలంగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియల వల్ల ఆలస్యమవుతోందన్న దానిని అధికార పార్టీ ప్రస్తావిస్తోంది. అయితే, ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రారంభించిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయడంలో పార్టీ క్యాడర్ నిబద్ధతా లోపించిందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.

### పార్టీ బలోపేతంపై దృష్టి

ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ హైకమాండ్ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించింది. జులై చివరి వరకు గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలను పటిష్టం చేయాలని, ఆయా స్థాయిల్లో కమిటీల ఎన్నిక చేయాలని నిర్ణయించింది. ప్రతి కమిటీలో బీసీలకు 42 శాతం పదవులు ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కూడా ప్రాధాన్యం కల్పించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

### పథకాల అమలు – ప్రచారం

58 వేల ఉద్యోగాల భర్తీ, పేదలకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, రైతు బీమా, బోనస్, ఇందిరమ్మ ఇళ్లు – ఇవన్నీ స్థానిక ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించే ప్రధాన కారకాలు కావాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లే పనిలో పార్టీ శ్రేణులు నిమగ్నమవుతుండగా, అధికార యంత్రాంగం కూడా నిర్లక్ష్యం చేయకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

### ప్రధాన ఫోకస్ - బీసీల రిజర్వేషన్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలును న్యాయపరంగా బలపరిచే క్రమంలో, 2018 నాటి పంచాయతీ రాజ్ ఆర్డినెన్స్ ను సవరించేదుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే హైకోర్టు సెప్టెంబర్ 30 లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్న ఆదేశాలు జారీ చేసింది. దీంతో, బీసీ వర్గాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి.



# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

## బాధితులకు భరోసా ఇచ్చిన గండ్ర వెంకటరమణారెడ్డి

అక్షర దర్బార్, రేగొండ: భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం మండలంలోని పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు. బాగిర్తిపేట గ్రామానికి చెందిన సూర లింగయ్య, సూర రాజయ్య, అలాగే రేగొండకు చెందిన ఒరుగంటి సాయిలు, పోడేటి సమ్మయ్యలు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందగా, వారి ఇంటికి వెళ్లి గండ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అదేవిధంగా, రంగయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు చిలువేరు సంపత్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న గండ్ర, అతని ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి, నాయకులు కర్నాకర్ రెడ్డి మాదాడి, సామల పాపిరెడ్డి, చింటూ తదితరులు గండ్రతో కలిసి పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ సభ్యులకు వారంలోపు ఇన్సూరెన్స్

### వరంగల్ ప్రెస్ క్లబ్ నిర్ణయం




అక్షరదర్బార్, హనుమకొండ: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యుల సాధారణ సమావేశం అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులకు వారంలోపు ఇన్సూరెన్సులు చేయించాలని, అందుకోసం 2–3 రోజుల్లో విధి, విధానాలు ప్రకటించాలని చెప్పారు. క్లబ్ సభ్యుల కోసం గుండె, నరాలు, గ్యాస్ సంబంధిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి, ప్రముఖ వైద్యులచే మెగా హెల్త్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించారు. క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తామని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు కాని వారికి క్లబ్ లో ఎట్టిపరిస్థితుల్లోనూ సభ్యత్వం కొనసాగించకూడదని, అక్రమ మార్గంలో సభ్యత్వం పొందిన వారి సభ్యత్వాన్ని తొలగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. పలు అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయకార్యదర్శులు సంపెట్ సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎండీ నయీంపాషా,గుండె బోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, మంచాల రాజు పాల్గొన్నారు.

### ఏసీ ప్రెస్ మీట్ హాల్ ప్రారంభం

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తులో ఆధునీకరించిన ప్రెస్ మీట్ హాల్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు శుక్రవారం ప్రారంభించారు. ప్రెస్ మీట్ కోసం వచ్చే వారికి, మీడియాకు ప్రత్యేకంగా కుర్చీలు, హాల్ లో ఆధునిక లైటింగ్ సౌకర్యంతో పాటు ఏసీలు ఏర్పాటు చేశారు. క్లబ్ అభివృద్ధిలో భాగంగా అవసరమైన శాశ్వత పనులను చేస్తున్నామని ఈ సందర్భంగా అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట్ సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎండీ నయీంపాషా,గుండె బోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, మంచాల రాజు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బ్యాగులు అందజేత

అక్షరదర్బార్, పరకాల: నడికూడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన కొమురవెల్లి ముక్తేశ్వర్ తల్లిదండ్రులు కొమురవెల్లి వనమాల వైకుంఠం స్మారకార్థం నార్లాపూర్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో మచ్చ రవీందర్, కొమురవెల్లి వీరేశం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫలిత శ్రీహరి, ఉపాధ్యాయులు జితేందర్ రావు, శ్రీదేవి, స్వరూప, జయేందర్, మాణిక్యమ్మ, ఒంపాకల రాజయ్య, రమాదేవి, ప్రసూన, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# 22 మంది మావోయిస్టులు లొంగుబాటు

- వారందరి తలలపై రూ.37లక్షల రివార్డు
- వివరాలు వెల్లడించిన ఛత్తీస్ గఢ్ పోలీసులు

అక్షరదర్బార్, నారాయణపూర్: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల లొంగుబాట్లకు పునరావాస విధానం ఫలితాలు ఇస్తోంది. బస్తర్ డివిజన్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్లు, రాష్ట్ర ప్రభుత్వ పునరావాస చర్యల ప్రభావంతో 22 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. నారాయణపూర్ జిల్లా ఎస్పీ రాబిన్సన్ గుడియా ముందు వీరు గురువారం లొంగిపోగా, ఈ వివరాలను శుక్రవారం అధికారికంగా వెల్లడించారు. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తుండగా వీరు లొంగిపోయినట్టు అధికారులు తెలిపారు. వీరిలో 14 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. అంతే కాకుండా కుతుల్ ఏరియా కమిటీకి చెందిన కమాండర్ సుఖ్‌లాల్ కూడా లొంగిపోయాడు. లొంగిపోయిన 22 మంది మావోయిస్టుల తలలపై సుమారు రూ.37 లక్షల రివార్డులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# సీఎం చేతులమీదుగా కొత్త రేషన్‌కార్డుల పంపిణీ

- 2.4 లక్షల కార్డులు.. 11 లక్షల మంది కొత్త లబ్ధిదారులు



అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల కోసం నిరీక్షిస్తున్న వారికి శుభవార్త. ఈనెల 14న తుంగతుర్తి వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా కొత్త రేషన్‌కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనున్నారు. మొత్తంగా 2.4 లక్షల కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేయనుండగా, వీటివల్ల సుమారు 11.30 లక్షల మందికి కొత్తగా రేషన్ సరఫరా అందనుంది. ఇప్పటికే గత ఆరు నెలల్లో 41 లక్షల మంది కొత్త లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరయ్యాయి. తాజా పంపిణీతో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య 94.72 లక్షలకు చేరుకోనుంది. మొత్తంగా 3.14 కోట్ల మంది ప్రజలకు రేషన్ సరఫరా కొనసాగనుంది. అర్హులైన వారికి త్వరలోనే కార్డులు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు.





# నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు శ్రీకారం

- తాత్కాలిక భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, రేగొండ: గోరి కొత్తపల్లి మండల కేంద్రానికి నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు తాత్కాలిక భవనాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు.ఈ మేరకు శుక్రవారం ఆయన గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో పర్యటించి నూతన పోలీస్ స్టేషన్ కు తాత్కాలిక భవనాన్ని పరిశీలించారు.ఈనెల 17 న మండల కేంద్రంలో పలు శాఖలకు సంబంధించిన కార్యాలయ నిర్మాణాలకు శంకుస్థాపన చేసే విధంగా స్థలాన్ని పరిశీలించాలని అధికారులకు,స్థానిక నాయకులకు తెలియజేశారు.నూతన పోలీస్ స్టేషన్, వ్యవసాయ శాఖ కార్యాలయం, ఇందిరమ్మ మహిళ సమైక్య భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టనున్నారు.ఈ భవనాల శంకుస్థాపన లకు రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఆహ్వానించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ సంపత్ రావు,చిట్యాల సిఐ మల్లేష్,రేగొండ ఎస్సై సందీప్,మండల అధ్యక్షుడు ఇప్పాకాయల నరసయ్య,నాయకులు కానుగంటి వీర బ్రహ్మం,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దులు మృతి



అక్షర దర్బార్,రేగొండ: విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దులు మృతి చెందిన ఘటన రేగొండ మండలంలోని రేపాక పల్లె గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రేపాకపల్లి గ్రామానికి చెందిన కసుబోజుల ఉపేందర్ అనే రైతు జోడి ఎడ్లు దిన చర్యలో భాగంగా మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి.దీంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తు రెండు ఎద్దుల విలువ సుమారు రూ.1,50,000 లు ఉంటుందని తనని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

# కొత్తకొండ వీరన్న సొమ్ము ఆలయ సిబ్బందికే..!

- ఇష్టారీతిన అర్చకుల నియామకాలు..!
- భక్తుల సొమ్మును వృధా చేస్తున్న దేవాదాయ శాఖ
- అసహనం వ్యక్తం చేస్తున్న వీరన్న భక్తులు



అక్షర దర్బార్, భీమదేవరపల్లి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అర్చక నియామకాలు ఇష్టారీతిన చేపడుతున్నారు. ఆలయంలో స్థాయికి మించి అర్చకులు ఉన్నప్పటికీ తాత్కాలిక అర్చకులను నియమిస్తూ ఆలయ ఆదాయాన్ని వృధా చేస్తున్నారు. ఆలయంలో పదవి విరమణ పొందిన అర్చకులతో పాటు, డిప్యూటేషన్ పై అర్చకులు విధులు నిర్వర్తించడం గమనార్హం. ఒక్కో అర్చకునికి లక్షల్లో జీతాలు ఇస్తూ, ఆలయానికి భారం పెంచుతున్నారు. భక్తులు దేవునికి సమర్పించే కానుకలను కేవలం జీతాలకు మాత్రమే సరిపెడుతున్నారు. అసలు ఆలయంలో శాశ్వత అర్చకులు, తాత్కాలిక అర్చకులు ఎంతమంది ఉన్నారో అనేదానిపై సందిగ్ధం నెలకొని ఉంది. వీరభద్ర స్వామికి నిత్య పూజల సేవలు అందించేందుకు ఇంత మంది అర్చకులు అవసరమా..? అని భక్తులు చర్చించుకుంటున్నారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారి కల్యాణ తంతు నిర్వహించేందుకు ఇతర దేవాలయాల నుంచి అర్చకులు రావాల్సిందే. వీరన్న ఆలయం ఏ 6 కేటగిరిలో ఉంది. ఈ ఆలయానికి సూపరింటెంట్ స్థాయి కార్యనిర్వహణ అధికారి (ఈఓ )ని కేటాయించాల్సి ఉన్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వీరన్న ఆలయంలోని అర్చకులు రాజకీయ నాయకులతో దోస్తీ కట్టి, నిత్యం వారితో సన్నిహితంగా ఉంటూ వారి సొంత పనులను పూర్తి చేసుకుంటున్నారనే విమర్శలు సైతం మండల వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి. దేవాలయ ఆవరణలో గతంలో ధ్వజస్తంభం ముందు ఓ రాజకీయ నాయకుడి ఫోటో పెట్టి పాలాభిషేకం నిర్వహించిన విషయంలో వీరన్న భక్తులు మండిపడ్డారు. వీరన్న ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలపై దేవదాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి భక్తుల సొమ్ము వృధా కాకుండా చూడాలని, స్థాయికి మించి అర్చకులను నియమించవద్దని భక్తులు, మండల ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడకల ఇళ్లు, కాజీపేట ఆర్వోబీ, భద్రకాళి చెరువు పూడికతీత పనులపై సమీక్ష



అక్షరదర్బార్, హనుమకొండ: నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్లు, కాజీపేట ఆర్వోబీ నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత పనులపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ, ఆర్ అండ్ బీ, సాగునీటిపారుదల శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట ఆర్వోబీ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యం కాకుండా వేగంగా చేపట్టాలన్నారు. అధికారులు, గుత్తేదారు సంస్థ సమన్వయంతో పనులు పూర్తిచేయాలన్నారు. నియోజకవర్గంలో రెండు పడక గదుల ఇళ్లు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వివరాలను, ఇప్పటివరకు వాటి పురోగతిపై కలెక్టర్ అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల గురించి సాగునీటిపారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హౌసింగ్ పీడీ రవీందర్, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్, హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావుసింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో వనమహోత్సవం

- పాల్గొన్న ప్రత్యేక అధికారి డా. కె విజయ భాస్కర్

అక్షర దర్బార్, పరకాల : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025 వన మహోత్సవం కార్యక్రమం లో బాగంగా పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల ప్రత్యేక అధికారి డా. కె విజయ భాస్కర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులుతో కలిసి మొక్కలు నాటారు. మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఇటీవల రోడ్డు విస్తరణ, గృహ నిర్మాణం వ్యవసాయం చేయడం లాంటి కారణాల వలన అడవులు నరకడంతో వాతావరణలో పర్యావరణ సమతుల్యత లోపం వలన సకాలంలో వర్షాలు కురువక విపరీతమైన వేడి ఉక్కపోత భరించలేక పోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్, కార్యాలయ, ఈ.జీ.యస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

